JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 13-02-2026
Medchal - Malkajgiri | Friday 13-02-2026
Follow: jayabherinews
సంపుటి : 02 | సంచిక : 258
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 258 | Pages : 8 | ₹: 5

**విలేకర్లు కావలెను**

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889 call me
jayabheripaper@gmail.com




# మరి కాసేపట్లో మున్సిపల్ ఫలితాలు




- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరావృతం చేస్తామని కాంగ్రెస్ గట్టి నమ్మకం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 12 :**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పర్వం ముగిసింది. అయితే, పోలింగ్ ముగిసిన వెంటనే వినిపిస్తున్న రాజకీయ విశ్లేషణలు, పార్టీల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం ఆసక్తికరంగా మారింది. తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం జరిగిన పోలింగ్ ముగిసింది. సుమారు 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది. అయితే, పోలింగ్ సరళిని బట్టి చూస్తే అధికార కాంగ్రెస్ పార్టీలో ధీమా కనిపిస్తుండగా, విపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న విమర్శలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీస్తున్నాయి. పోలింగ్ ముగిసిన వెంటనే బీఆర్ఎస్ శ్రేణులు అధికార యంత్రాంగంపై మండిపడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, పోలీసుల సహకారంతో తమ ఏజెంట్లను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. మరోవైపు, బీజేపీ నేతలు ఒక అడుగు ముందుకు వేసి, అసలు తెలంగాణలో ఎన్నికల సంఘం ఉందా లేదా అని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని, అధికార పార్టీ నేతలు పోలింగ్ కేంద్రాల వద్ద ఇష్టారాజ్యంగా వ్యవహరించారని విమర్శించారు. సాధారణంగా ఎన్నికల్లో వెనుకబడిపోతామన్న భయం లేదా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలించని సందర్భంలోనే విపక్షాలు ఇలాంటి గొంతు ఎత్తుతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత డిసెంబర్‌లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరావృతం చేస్తామని కాంగ్రెస్ గట్టి నమ్మకంతో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కనీసం 80 శాతం మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేస్తామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయని వారు భావిస్తున్నారు. 116 మున్సిపాలిటీల్లో కనీసం వంద చోట్ల గెలుస్తామని అంటున్నారు. ఏడు కార్పొరేషన్లలో ఐదు కార్పొరేషన్లలో గెలుస్తామని అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ క్రితం సారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. ఈ సారి మాత్రం 20లోపు మున్సిపాలిటీలతో సరిపెట్టుకునే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఈసారి కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# బిజీబిజీగా రేవంత్

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



- మూసి నదిలో మహాత్మాగాంధీ చితాభస్మాన్ని కలిపారని అందుకే ఇక్కడ బాపూఘాట్ నిర్మించాలని తలపెడోతంది తెలంగాణ ప్రభుత్వం
- ఈ నెలాఖరున జరిగే భూమిపూజాకార్యక్రమానికి రావాలని పిలిచారు

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 :**

డిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రులతో సమావేశమవుతున్నారు. మూసీ సుందరీకరణ, గాంధీ సరోవరం ప్రాజెక్టు గురించి వివరిస్తున్నారు. శంకుస్థాపనకు రావాలని ఆహ్వానిస్తున్నారు. ముందుగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా గాంధీ సరోవరం ప్రాజెక్టు ప్రాముఖ్యత వివరించారు. ఈ నెలాఖరున జరిగే భూమిపూజాకార్యక్రమానికి రావాలని పిలిచారు. హైదరాబాద్ నగర జీవనాడి అయిన మూసి నదిని అందంగా తీర్చి దిశగా తెలంగాణ ప్రభుత్వం ...మిగతాది 2 లో

# కళాశాలల అనుమతుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు



- త్వరలో వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామకం చేపడతాం
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

**జయభేరి, అమరావతి:**

ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో అక్రమాలకు సంబంధించి ఆధారాలు పంపితే తప్పనసరిగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పరిధిలో కళాశాలల అనుమతుల్లో అవకతవకలపై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... గతంలో ఈ విషయమై ఎమ్మెల్యే రిప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించి అనుమతులు పొందిన కళాశాలల వివరాలు పంపితే చర్యలు తీసుకుంటాం. అఫ్లియేషన్ కు ఒక్కొక్క యూనివర్సిటీ పరిధిలో ఒక్కో విధానం పాటిస్తున్నారు. దానిని స్టాండర్డైజ్ చేయడానికి యూనిఫైడ్ యాక్ట్ తేవడానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. అఫ్లియేషన్ స్ట్రీమ్ లైన్ చేసి డిజిటలైజేషన్, జియోట్యాగింగ్, ఫోటోస్, వీడియోస్ తో సహా ఆన్ లైన్ పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో పకడ్బందీ ...మిగతాది 2 లో




# గ్రేటర్ ఎన్నికలపై కేటీఆర్ ఫోకస్..

- కాంగ్రెస్ అబద్ధాలు.. బీజేపీ శూన్యం
- నగరంలో కుప్పకూలిన శాంతిభద్రతలు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 12 :**

తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమక్షంలో శేరిలింగంపల్లి యువనాయకుడు జయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేశారు. వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని కేటీఆర్ ప్రశంసించారు.

# తెలంగాణ ప్రజలకు అదిరే శుభవార్త..

- ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం..
- వైద్య సేవలు అందించేందుకు సిద్ధం
- రోగులకు సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలు




**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 12 :**

తెలంగాణలోని ప్రజలకు గుడ్‌న్యూస్. రాష్ట్రంలోని ప్రజలు ఉచితంగా అత్యాధునిక వైద్యం పొందవచ్చు. సూపర్ స్పెషాలిటీ వైద్యం ఉచితంగా రాష్ట్రంలోని పేదలకు అందనుంది. పేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల తరహాలోనే అత్యాధునిక వైద్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం టిమ్స్ ఆస్పత్రిని హైదరాబాద్‌లో నిర్మించింది. అతిపెద్ద భవనాల సముదాయంతో దీనిని నిర్మించగా.. ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభానికి ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయింది. సనత్ నగర్‌లో నిర్మించిన ఈ ఆస్పత్రిని ఉగాది రోజున ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం అధికారికంగా ప్రకటించారు.

# కర్ణాటక రాజకీయాల్లో తమన్నా, పూజా హెగ్డే మధ్య పోటీ



- కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉండే మైసూర్ శాండిల్ సోప్ కి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించేందుకు తమన్నాని ఎంపిక
- కర్ణాటకలో పుట్టిన పెరిగిన పూజా హెగ్డేని ఎందుకు ఎంచుకోలేదు?

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 12 :**

సినీ రంగం లో తమన్నా, పూజ హెగ్డే లకు ఉన్న క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రతీ ఏటా ఎంతో మంది యంగ్ హీరోయిన్లు ఇండస్ట్రీ లోకి అడుగు పెట్టొచ్చు, కానీ వీళ్లిద్దరి క్రేజ్ మాత్రం ఇసుమంత కూడా తగ్గలేదు. హిట్, ఫ్లాప్ లతో సంబంధం లేకుండా, వరుసగా సినిమాలు చేస్తూ దూసుకెళ్తున్నారు ఈ ఇద్దరు హీరోయిన్స్. అయితే వీళ్లకు ఏ మాత్రం సంబంధం లేని రాజకీయాలు, ఇప్పుడు వీళ్లిద్దరు చుట్టూ తిరుగుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉండే మైసూర్ శాండిల్ సోప్ కి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించేందుకు తమన్నాని ఎంపిక చేశారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా మైసూర్ ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మరి కాసేపట్లో మున్సిపల్ ఫలితాలు

ఏడు కార్పొరేషన్లలో కనీసం ఒక్కటి కూడా గెలుచుకోకపోవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. పట్టణ ఓటర్లు ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీల మధ్య చీలిపోయే అవకాశం ఉండటం, బీఆర్ఎస్ కేడర్ లో కొంత స్తబ్ధత నెలకొనడం ఆ పార్టీకి ప్రతికూల అంశాలుగా మారాయి. కరీంనగర్, నిజామాబాద్‌లో బీజేపీ సిట్టింగ్ ఎంపీలు ఉండటంతో అక్కడ బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. అయితే మజ్లిస్, కాంగ్రెస్ పరస్పర సహకారంతో వాటిని కూడా గెలుచుకోవచ్చని భావిస్తున్నారు. కప్పట్ల ఓటర్లు ఈసారి మౌనంగా తమ తీర్పును బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. పెరిగిన ధరలు, స్థానిక సమస్యలు వంటివి ప్రచారంలో చర్చనీయాంశాలు కాలేదు. లోకల్ పోల్స్ కావడంతో స్థానిక సమస్యలే హైలెట్ కావాల్సి ఉంది. కాకపోయినప్పటికీ ఓట్లు ఇదే టాపిక్ ను తీసుకుని ఉంటారని భావిస్తున్నారు. ప్రభుత్వ పనితీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఓటర్లు తమ నిర్ణయాన్ని తీసుకున్నట్లు క్షేత్రస్థాయి విశ్లేషణలు చెబుతున్నాయి. శుక్రవారం జరిగే ఓట్ల లెక్కింపుతో ఈ ఉత్కంఠకు తెరపడనుంది.

## కళాశాలల అనుమతుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు

నిబంధనలు రూపొందించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామక ప్రక్రియ చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.. నన్నయ్య వర్సిటీ ప్రతిష్ఠాత్మకమైనది, 400కు పైగా అఫిలియేటెడ్ కళాశాలలు ఉన్న ఏకైక యూనివర్సిటీ. గత ప్రభుత్వంలో మితిమీరిన అక్రమాలు జరిగాయి. వివిధమైన మౌలిక సదుపాయాలు, కావాల్సిన సిబ్బంది లేకుండా ముడుపులు తీసుకొని అధికారులు అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకే అధ్యాపకుడు అయిదారు కాలేజీల్లో కూడా పనిచేస్తున్నట్లు చూపి అనుమతులు ఇచ్చారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై ఈ అవకతవకలు పాల్పడి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వాన విద్యావ్యవస్థలో ప్రక్షాళన తెస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కూడా అధికారులు అక్రమాలకు పాల్పడటం దారుణం. అనుమతులు ఇచ్చే సమయంలో టెంపరరీ సిబ్బంది సెట్టింగ్ వేస్తున్నారు. యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కు అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ప్రతి మూడేళ్లకు ఒకసారి మారుతుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నన్నయ్య యూనివర్సిటీకి కౌన్సిల్ నియమించారు. మంత్రి అనుచరుడు ఒకరు, మాజీ ఎమ్మెల్యే మామ ఒకరిని సభ్యులుగా నియమించారు. వీరితో యూనివర్సిటీ అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారు. నన్నయ యూనివర్సిటీ ఏర్పాటు నుంచి అవకతవకల వలయంగా మారింది. టెండర్ల విషయంలో వారికి నచ్చిన వారికి టెండరు దక్కేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. వారి అక్రమాలకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మద్దతు ఇస్తోంది. గత ప్రభుత్వంలో అక్రమాలకు రాచబాట వేశారు. గతంలో చేపట్టిన ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదు. బిల్లులు మాత్రం పెద్దఎత్తున డ్రా చేసుకున్నారు. ఫీజుల విషయంలో డీడీలు క్లోనింగ్ చేసి దారుణమైన దోపిడీకి పాల్పడ్డారు. ఎగ్జామినేషన్ ఫీజుకు ఇచ్చిన ఒకే డీడీని పదిహేను కాలేజీలకు అదే నెంబరుతో సబ్మిట్ చేశారు. సీనియర్ల పక్షపాతబద్ధ చాలామంది జూనియర్లకు ప్రమోషన్లు ఇస్తున్నారు, చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## తమన్నా, పూజా హెగ్డే మధ్య పోటీ

శాండిల్ సోప్స్ కి ఉన్న క్రేజ్ మామూలుది కాదు. ఈమధ్య కొత్త ప్రొడక్ట్స్ కారణంగా ఈ బ్రాండ్ కి కాస్త క్రేజ్ తగ్గింది. అందుకే ప్రభుత్వం ఈ సోప్ ను రీ బ్రాండింగ్ చేస్తూ, నేడు లాంచింగ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. అయితే ఈ బ్రాండ్ కి తమన్నాని ఎంపిక చేయడం పై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎంతో మంది హీరోయిన్లు ఉన్నారు, వాళ్ళని బ్రాండ్ అంబాసిడర్ గా ఎంచుకోవచ్చు కదా, ఎందుకు తమన్నాని ప్రత్యేకించి తీసుకున్నారు. కర్ణాటకలో పుట్టిన పెరిగిన పూజా హెగ్డేని ఎందుకు ఎంచుకోలేదు? ఆమెతో పాటు రష్మిక మందాన, రుక్మిణి వాసంత్, శ్రీనిధి శెట్టి వంటి పాన్ ఇండియన్ స్టార్ హీరోయిన్లందరూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారే. క్రేజ్, ఫాలోయింగ్, ఫేమ్ విషయంలో వీళ్ళు తమన్నాకి ఏ మాత్రం తీసిపోరు. అయినప్పటికీ వీళ్ళలో ఎవరో ఒకరిని ప్రభుత్వం ఎందుకు ఎంచుకోలేదు అంటూ నిలదీస్తున్నారు ప్రతి పక్ష పార్టీ కి చెందిన నేతలు. బీజేపీ పార్టీ నాయకులూ కూడా ఈ విషయం లో ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో తప్పు బడుతున్నారు. స్థానిక తారలను విస్మరించడం స్థానిక కాంగ్రెస్ నేత కన్నడ వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శమని అంటున్నారు. అలా తమన్నా, పూజా హెగ్డే , రష్మిక వంటి హీరోయిన్ల పేర్లు రాజకీయాలకు ఏ మాత్రం సంబంధం లేకపోయినా అక్కడి నేతలు తీస్తున్నారు. అయితే కర్ణాటక ప్రభుత్వం మాత్రం ఈ విమర్శలను లెక్క చేయడం లేదు, వాళ్లకు చేయాలనుకున్న పనులు చేస్తూ ముందుకెళ్తున్నారు. ఈ నిర్ణయం పూర్తిగా వ్యాపార కోణం లో తీసుకున్నదే, ఇందులో భావోద్వేగాలకు చోటు లేదు, ప్రతిపక్షాలు ఈ అంశాన్ని అడ్డు పెట్టుకొని రాజకీయాలు చేయాలనీ అనుకోవడం వాళ్ళ దిగజారుడు తనానికి నిదర్శనం అంటూ మండిపడుతున్నారు కాంగ్రెస్ నేతలు.

## తెలంగాణ ప్రజలకు అదిరే శుభవార్త..

హైదరాబాద్‌లోని ఆరోగ్య శ్రీ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం టిమ్స్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఆస్పత్రి పనులు, ప్రారంభంపై చర్చించారు. దాదాపు టిమ్స్ పనులన్నీ పూర్తయ్యాయి. ఎక్విప్‌మెంట్ ట్రయల్స్ పూర్తి చేయనున్నారు. ఇక మిగిలిన సివిల్ వర్క్స్ కూడా త్వరలో పూర్తి కానున్నాయి. దాదాపు పనులన్నీ పూర్తవ్వగా.. వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంచాలని అధికారులకు దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. హాస్పిటల్‌లో సౌకర్యాలు ఇవే.. 1000 పడకల హాస్పిటల్, ఓపీ రూమ్‌లు, డయాగ్నోస్టిక్స్, ఇన్‌పేషెంట్ ప్రత్యేక వార్డులు, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, సిటీ స్కాన్, ఎంఆర్ఐ, డిజిటల్ ఎక్స్‌రే మిషన్లు, 16 ఆపరేషన్ థియేటర్లు, రోగులతో పాటు వెంట వచ్చేవారి కోసం సెంట్రలైజ్డ్ కిచెన్.

**రోగులకు సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలు**

రోగులకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలు అందించనున్నారు. ఓపీ రిజిస్ట్రేషన్ నుంచి డిశ్చార్జి వరకు అన్నీ ఈ ప్రత్యేక ఫ్లాట్‌ఫామ్‌లోనే జరుగుతాయి. ఇందుకోసం హెచ్ఎంఐఎస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించుకోనున్నారు. దీంతో రోగుల స్థితి ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. దీని వల్ల రోగులు వేగంగా సేవలు అందనున్నాయి. ఇక పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సేవలను ఆధునిక ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్నారు. ఇక ఎక్స్‌రే మెషీన్ల వినియోగంపై టెక్నిషీయన్లు, సిబ్బంది ట్రైనింగ్ ఇస్తున్నారు. అలాగే ఆస్పత్రి నిర్వహణకు అవసరమైన డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది నియామకాలు జరుగుతున్నాయి. నియామక ప్రక్రియపై మంత్రి ఆరా తీశారు. త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అటు రోగులు, సహాయకుల కోసం సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రజలకు దీని వల్ల కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందనుంది. దీంతో ప్రైవేట్ హాస్పిటల్‌లో లక్షలకు లక్షలకు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉండదు. ముందుగా నిమ్స్ పరిధిలోని సీనియర్ వైద్యుల సేవలను ఇందులో ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే వైద్యులను బదిలీ చేయనుంది.

## సూట్‌కేస్‌లో యువతి మృతదేహం

✍ జయభేరి, పంజాబ్ :

పంజాబ్‌లోని బతిండా జిల్లాలో బుధవారం బెహ్మాన్ దివానా గ్రామం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఎర్రటి సూట్‌కేస్‌లో సగం కాలిన యువతి మృతదేహం లభ్యమైంది. పొలాల్లో పనిచేస్తున్న వ్యక్తులు సూట్‌కేస్‌ను గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ఫోరెన్సిక్ బృందం, డాగ్ స్క్వాడ్‌తో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. యువతి శరీరంపై గాయాల గుర్తులు ఉన్నాయని, ఆమె వయస్సు సుమారు 20 ఏళ్లు ఉండవచ్చని అంచనా వేశారు.

# చర్చపై వెనుకడుగు ఎందుకు



వివాదాస్పద అంశాలు తలెత్తినప్పుడు కూలంకషంగా చర్చించడానికి పార్లమెంట్ సరైన వేదిక కావాలని రాజనీతిజ్ఞులు అభిప్రాయపడుతుంటారు. కానీ ప్రస్తుతం అలాంటి వాతావరణం పార్లమెంట్ సమావేశాల్లో కనిపించడం లేదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రధాని మోడీ ప్రసంగం లేకుండానే ఫిబ్రవరి 5న ఆమోదం పొందడం పార్లమెంట్ చరిత్రలో అనూహ్య ఘట్టం. దాదాపు 22 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని మోడీ ప్రసంగించకుండానే సభ వాయిదా పడడానికి సంబంధించి ప్రధాని మోడీ కొద్ది క్షణాల్లో ప్రసంగిస్తారనగా, కాంగ్రెస్ ఎంపిలు కొందరు ప్రధాని కుర్చీని చుట్టుముట్టి "అనూహ్యమైన చర్యలు" లేదా భౌతికదాడి చేసే అవకాశం ఉందనే కచ్చితమైన సమాచారం తనకు ఉందని స్పీకర్ ఓం బిర్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. సభలో గందరగోళం మధ్య ప్రధాని గౌరవానికి, భద్రతకు భంగం కలిగించే అవకాశం ఉందని, సభా మర్యాదలు దెబ్బతినకుండా ఉండేందుకు స్పీకర్ బిర్లానే ప్రధాని మోడీని సభకు రావద్దని విజ్ఞప్తి చేశారు. అంతేకాక సభలో ప్రధానికి హాని తలపెట్టే సూచనలు పరోక్షంగా కనిపించడంతో తానే ప్రధానిని రావద్దని ముందుగా హెచ్చరించానని స్పీకర్ బిర్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశ భద్రతకు సంబంధించిన అంశాలు విపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ ప్రస్తావించడం సభలో గందరగోళం సృష్టించింది. స్పీకర్ బిర్లా రాహుల్ గాంధీని తరువాత మాట్లాడ్డానికి ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. మరునాడు సభలో ప్రధాని మోడీ ఉంటే తాము రాహుల్ గాంధీ ప్రస్తావించిన అంశాలపై ప్రశ్నలు అడిగి ఉండేవారమని, దీనికి భయపడే ప్రధాని మోడీ సభకు రాలేదని విపక్షాలు ఆరోపించాయి. ప్రధానిని సభకు రావద్దని కోరడం ద్వారా సభా గౌరవాన్ని, నాయకుడి భద్రతను స్పీకర్ కాపాడారని బిజెపి నేతలు సమర్థించుకున్నారు. లోక్‌సభ విపక్ష నాయకుడ్ని సభలో మాట్లాడనీయకపోవడం, మరోవైపు ప్రధాని మోడీ ప్రసంగించడానికి సభకు రానీయకపోవడం ఈ రెండూ పార్లమెంటరీ ప్రమాణాలకు వ్యతిరేకమైనవే. అంతేకాకుండా ప్రజాస్వామ్య జవాబుదారీతనానికి తిలోదకాలిచ్చినట్టే అవుతుంది. చర్చ సమాధానం పార్లమెంట్ వ్యవస్థలో తప్పనిసరి. దీని ద్వారా కార్యనిర్వాహకవర్గం పార్లమెంట్‌కు జవాబుదారీ అవుతుంది. ప్రధాని కుర్చీ వద్ద అనూహ్యమైన సంఘటనలు జరుగుతాయని విశ్వసనీయమైన సమాచారం అందిందని అందుకే ప్రధానిని రావద్దని తాను విజ్ఞప్తి చేసినని చెప్పడం ఆక్షేపణీయమవుతోంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలపై ప్రధాని సమాధానంతోనే తీర్మానం కావలసి ఉందని పార్లమెంటరీ నిబంధనలు చెబుతున్నాయని, ఒకవేళ ప్రధాని ప్రసంగం లేకుండా చర్చలు ముగించాలని సభ నిర్ణయిస్తే ఆమేరకు ప్రత్యేక తీర్మానం సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందవలసి ఉంటుందని నిబంధనలను ఆయన గుర్తు చేశారు. నరవణె పుస్తకం ముద్రణ అయిందా లేదా అన్నది ఇక్కడ ముఖ్యం కాదు. ఆ పుస్తకంలోని వివాదాస్పద అంశాలపై స్పీకర్ ముందు ప్రామాణీకరించాలని రాహుల్ సిద్ధపడ్డారు. అలాంటప్పుడు తప్పనిసరిగా రాహుల్‌ను సభలో చర్చకు అవకాశం ఇవ్వాల్సి ఉంది. ఆ పుస్తకంలో దేశ భద్రతకు సంబంధించిన తీవ్రమైన అంశాలు ప్రస్తావించి ఉన్నాయి. దీనిపై సభ్యులను చర్చించడానికి ఒప్పుకోకపోవడం జవాబుదారీ నుండి బాధ్యతను తప్పించుకోవడమే అవుతుంది. పార్లమెంట్ బయట రాహుల్ నరవణె పుస్తకం లోని వివాదాస్పద అంశాలను బయటపెట్టారు. అవి వాస్తవాలైతే కీలకమైన చర్చలకు అవకాశం ఇవ్వకుండా జవాబుదారీ కాకుండా రాజకీయ పెత్తనం ద్వారా తప్పించుకుందని స్పష్టమవుతుంది. దీనిపై సమగ్రంగా చర్చలు చేపట్టిన తరువాత ప్రధాని సమాధానంతో ముగింపు పలికితే రాహుల్ కానీ, విపక్షాలు కానీ నరవణె పుస్తకం లోని అంశాలుపై లేవదీసిన వాదనలు తప్పని నిరూపించడానికి ఒక సువర్ణావకాశం అయ్యేది. దీనికి భిన్నంగా మోడీ సమాధానం దాటవేయడం ద్వారా తన విమర్శకుల ఆరోపణలు నిజమేనన్న అపోహలు నిరూపించుకున్నట్టు అభిప్రాయం కలుగుతుంది. కీలకమైన ఇలాంటి అంశాలపై చర్చలు లేకుండా తప్పించుకోవడం పాలక వర్గాల్లో ప్రజాదరణ తగ్గుతుందనే భయం ఒక కారణం కాగా, పార్లమెంట్‌కు జవాబుదారీతనం లేని ధోరణిని సూచిస్తుంది. దీనివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఈ నమ్మకం సన్నగిల్లే పరిస్థితి ఏర్పడుతుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలతో ఉభయ సభల కార్యకలాపాలకు తరచుగా అంతరాయం కలుగుతుండడం పరిపాటిగా వస్తోంది. సభలో తమను మాట్లాడనీయడం లేదని లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు విపక్షాలు నోటీసులు ఇచ్చినట్టు త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీని స్పీకర్ ప్రసంగించడానికి అనుమతించలేదని, కాంగ్రెస్ ఎంపిలు, మహిళా నేతలను కించపరిచేలా విమర్శించిన బిజెపి ఎంపి నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అందుకే ఈ అవిశ్వాస తీర్మానం తీసుకొస్తున్నట్టు తెలుస్తోంది. ఈ తీర్మానం తీసుకు రావాలంటే కనీసం వందమంది ఎంపిల సంతకాలు అవసరం. విపక్షాలు ఆ సంతకాల సేకరణలో నిమగ్నమైనట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ సమావేశం కూడా అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకుందని ఆయా వర్గాలు చెబుతున్నాయి.

## గ్రేటర్ ఎన్నికలపై కేటీఆర్ ఫోకస్

"మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచిందని.. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారన్నారు. శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. "వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి" అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. "ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటాం" అని హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని ఆయన పేర్కొన్నారు.

## బిజీబిజీగా రేవంత్

అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అడుగులు వేస్తోంది. దశాబ్దాలుగా మురుగు నీరు, వ్యర్థాలతో నిండిపోయిన మూసీ నదిని ఒక ప్రపంచ స్థాయి పర్యాటక, ఆర్థిక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు తీర్చిదిద్దాలని చూస్తోంది. ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన భూసేకరణ ప్రక్రియకు సంబంధించి తాజాగా అధికారిక నోటిఫికేషన్ విడుదల కావడంతో, క్షేత్రస్థాయిలో పనులు వేగవతంకానున్నాయి. ఈ ప్రాజెక్టు కేవలం నదిని ప్యూరిఫై చేయడమే కాకుండా, హైదరాబాద్ చారిత్రక వారసత్వాన్ని, ఆధునిక అవసరాలను మేళవించేలా ప్రాజెక్టు నిలవనుంది. మూసి నదిలో మహాత్మాగాంధీ చితాభస్మాన్ని కలిపారని అందుకే ఇక్కడ బాపూఘాట్ నిర్మించాలని తలపెడోతంది తెలంగాణ ప్రభుత్వం. ఇదే విషయాన్ని కేంద్రమంత్రులకి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరిస్తున్నారు. దీన్ని ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతానికి మూసీ నది వ్యర్థాలతో నిండిపోయింది. దీనిని పునరుద్ధరించడానికి మొదట నదిలో పూడిక, వ్యర్థాలు తొలగించాలి. తర్వాత నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి వరద ముప్పును తగ్గించాలి. చుట్టూ మురుగు నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి, కేవలం మంచినీరు మాత్రమే నదిలోకి వెళ్లేలా చేయాలి. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

**భూసేకరణకు నోటిఫికేషన్**

మూసీ నది అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా ఉన్న భూ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ భూసేకరణకు సంబంధించిన అధికారిక నోటిఫికేన్ విడుదల చేసింది. హైదరాబాద్ జిల్లాలోని గోల్కొండ మండలం రంగారెడ్డి జిల్లాలోని గండిపేట మండలం పరిధిలో సుమారు 55ఎకరాల భూములను సేకరించాలని నిర్ణయించారు. భూ నిర్వాసితులకు, పట్టా భూములు ఉన్న వారికి భూ బదలాయింపు హక్కు రూపంలో పరిహారం అందిస్తారు. సరైన రెవెన్యూ పత్రాలు ఉన్న వారికి టీడీఆర్ సర్టిఫికెట్లు అందజేస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా బాపూఘాట్ ప్రాంతాన్ని గాంధీ సరోవర్‌గా అభివద్ధి చేయనున్నారు.

ఈ ప్రాజెక్టు తొలి దశో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్ల నుంచి బాపూఘాట్ వరకు అభివృద్ధి పనులు చేపడతారు. ఫేజ్ 1Aలో హిమాంత్ సాగర్ నుంచి గాంధీ సరోవరం వరకు 9.2 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేస్తారు. ఫేజ్ 1Bలో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవరం వరకు 11.8 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేస్తారు. మొత్తంగా నదికి ఇరువైపులా కలిపి 21 కిలోమీటర్ల పరిధిలో ఈ సుందరీకరణ పనులు సాగనున్నాయి. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల అభివద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని, ఈ క్రమంలో తదుపరి పనులు చేపట్టాలని కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పాల్వంచలో స్థలం గుర్తించామని తెలిపారు. ఓఎల్ఎస్ సర్వే, ఫీజబిలిటీ స్టడీ నిర్వహించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి, అదనంగా 249.82 ఎకరాలు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కూడా కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ముఖ్యమంత్రి నిన్న రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తదితరులతో భేటీ అయ్యారు.

## ఐక్యమత్యంతో దోపిడికి వ్యతిరేకంగా పోరాడదాం

- పనిదినాలు 8 గంటల నుండి 12 గంటలకు పెంచాలన్న బిజెపి ప్రభుత్వం యొక్క కార్మిక వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసన
- డా.బి.ఆర్.అంబేద్కర్ మిషన్ ఎక్సిక్యూటివ్ కమిటీ



✍ జయభేరి, లోతుకుంట :

1942లో 1214 గంటల కఠినమైన షిఫ్ట్‌లను తొలగించి, 8 గంటల పనిని చట్టబద్ధం చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో ఈ నిరసన జరిగింది. న్యాయం, సమానత్వం కోసం డా. బి.ఆర్. అంబేద్కర్ మిషన్ పౌరులతో కలసి పోరాడుతుంది. డా.బి.ఆర్.అంబేద్కర్ వారసత్వాన్ని గుర్తు చేసుకున్నారు. ఇక 1942లో పనిదినాలను 1214 గంటల నుండి 8 గంటలకు తగ్గించడంలో డా.బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ, ఈ పురోగతిని రద్దు చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మేము ఖండిస్తున్నాము. కార్మిక హక్కుల కోసం డా.బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషి, 1946లో ఫ్యాక్టరీస్ యాక్ట్ 1934 సవరణ, భారతదేశంలో కార్మిక చట్టాలను రూపొందించడంలో కీలకపాత్ర పోషించాయి.

**డా.బి.ఆర్.అంబేద్కర్ సాధించిన విజయాలు**

1942లో త్రిపక్ష కార్మిక సదస్సు (TLC) ఏర్పాటు, కార్మిక సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం, ఉద్యోగులు, యజమానుల ప్రతినిధులను ఆహ్వానించడం, ఇది కార్మిక సంస్కరణలకు దారితీసింది. అంబేద్కర్ భారత కార్మిక ప్రమాణాలను అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా తీసుకొచ్చారు. సమాన పనికి సమాన వేతనం, చెల్లింపు సెలవులు వంటి సంక్షేమ చర్యలను అమలు చేశారు. పారిశ్రామిక కార్మికులకు, లింగ భేదం లకుండా సమాన పనికి సమాన వేతనం అనే సూత్రాన్ని అంబేద్కర్ ముందుకు తెచ్చారు. మైన్స్ మేటర్నిటీ బెనిఫిట్ యాక్ట్, మినిమం వేజెస్ యాక్ట్, పేమెంట్ ఆఫ్ వేజెస్ (సవరణ) చట్టం, ఫ్యాక్టరీస్ యాక్ట్ వంటి పారిశ్రామిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. డియర్నెస్ అలవెన్స్ (DA), పేయిడ్ లీవ్స్, మేటర్నిటీ బెనిఫిట్ బిల్లుల వంటి సంక్షేమ ప్రయోజనాలను అంబేద్కర్ ప్రవేశపెట్టారు. ఉద్యోగావకాశాలలో సహాయం కోసం భారతదేశంలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. డా.అంబేద్కర్ చేసిన ఈ మూలభూతమైన మార్పులు కార్మికుల రక్షణ, సంక్షేమం కోసం చట్టపరమైన చట్రాన్ని అందించాయి, ఇవి నేటికీ ప్రాసంగికంగా ఉన్నాయి.

**ఐక్యమత్యంతో పోరాడదాం**

పనిదినాలను 8 గంటల నుండి 12 గంటలకు పెంచే ప్రతిపాదనను రద్దు చేయాలి. కార్మికుల హక్కులను కాపాడాలి, దోపిడీని నిరోధించాలి. కార్మిక రంగానికి డా.బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలను గుర్తుచేసుకుందాం. బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన సి.ఎల్.యాదగిరి, రమేష్ కమల, సి.సురేష్ ఢిల్లీ, జి.రాజయ్య, బి.నరసింగ్, యస్.శివశంకర్, ఎ.డాయకర్, యం.సి.మరాణి, యన్.అశోక్ రెడ్డి, ఎ.అశోక్ కుమార్, వి.శివకుమార్, చార్లిన్ రాజ్, పి.బి.ఓంకార్, కె.శివలింగం, ఇతరులకు డా.బి.ఆర్.అంబేద్కర్ మిషన్ ఎక్సిక్యూటివ్ కమిటీ, లోతుకుంట వారు కృతజ్ఞతలు తెలిపారు.

# తుంకి ఖాల్సాలో ప్రజాబాట కార్యక్రమం

- **విద్యుత్ శాఖ అధికారులను సన్మానిస్తున్న సర్పంచ్**

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 12 :**



వర్గల్ మండలం తుంకి ఖాల్సాలో తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం, గురువారం, శనివారం నిర్వహిస్తున్న "ప్రజాబాట" కార్యక్రమం భాగంగా సిద్దిపేట జిల్లాలోని వర్గల్ మండలం తునికికల్వ గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇంజనీర్ (రూరల్ జోన్) బాలస్వామి సూపరింటెండింగ్ ఇంజనీర్ సిద్దిపేట చంద్రశేఖర్ డివిజనల్ ఇంజనీర్ గజ్వేల్ భానుప్రకాశ్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ములుగు శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ వర్గల్ వాసుదేవరావు సర్పంచ్ తునికికల్వ గణేష్, ఉప సర్పంచ్ లక్ష్మీకొండల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రజాబాట కార్యక్రమం ద్వారా విద్యుత్ శాఖ అధికారులు గ్రామాలను సందర్శించి విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారం చేస్తున్నారు. అలాగే గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంజనీర్ బాలస్వామి తునికికల్వ గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్, ఉప సర్పంచ్ సింగిల్ ఫేజ్ డిటిఆర్ మరియు కొత్త స్ట్రీట్ లైన్ పనుల గురించి ముఖ్య ఇంజనీర్ కి వివరించగా, వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వచ్చే వేసవి కాలంలో పెరిగే విద్యుత్ డిమాండ్ దృష్ట్యా వర్గల్ మండలంలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. 11 కేవీ అంబర్‌పేట్ నుంచి 11 కేవీ తునికికల్వ ఫీడర్‌కు ఇంటర్‌లింకింగ్ లైన్ పనులు కోసం రూ.20 లక్షల వ్యయంతో పూర్తిచేశారు. అలాగే సీతారాంపల్లి సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. మజీద్‌పల్లి సబ్‌స్టేషన్‌లో మరో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఈ వారం చివరి నాటికి ఏర్పాటు చేయనున్నారు. అలాగే 11 కేవీ నెంటూర్ మరియు జబ్బాపూర్ ఫీడర్ల విభజన పనులు కొనసాగుతున్నాయి. ఇవి ఈ నెల 15 వ తేదీకి ముందుగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకొని గతవారం వర్గల్ మండలంలో 12 సింగిల్ ఫేజ్ 25 కేవీఏ డిటిఆర్‌లు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్య ఇంజనీర్ తునికికల్వ గ్రామ ప్రజలకు, వర్గల్ మండల ప్రజలకు విద్యుత్ సంబంధిత సమస్యలు ఉన్నప్పుడు ప్రజాబాట కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని, సంబంధిత సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. తద్వారా నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం ముగింపులో తునికికల్వ గ్రామ అసిస్టెంట్ లైన్మన్ నవీన్ గ్రామానికి చేసిన ఉత్తమ సేవలకుగాను ముఖ్య ఇంజనీర్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది నర్సింహులు, చంద్రం, నవీన్, అశోక్, చందు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ 24వ వార్షికోత్సవ వేడుకలు

- **ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ సత్యనారాయణ**

**జయభేరి, మేడ్చల్ :**

సైబరాబాద్ పోలీసులు ప్రజలకు నాణ్యమైన, వేగవంతమైన సేవలందిస్తూ భద్రతా పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం






సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ వార్షికోత్సవం సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి అనంతరం కేకు కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రత పరిరక్షణలో సైబరాబాద్ పోలీసులు ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో నేరాల నియంత్రణ ,ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ క్రైమ్ పై కట్టడి ,మహిళలు, వృద్ధుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ప్రజల సహకారంతో రోడ్డు భద్రతపై అవగాహన పెంచుతూ ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్లో సీఐ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఏర్పడి 24 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ నిక్కచ్చిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్, మేడ్చల్ సిఐ సత్యనారాయణ, డి ఐ కిరణ్, ట్రాఫిక్ ఎస్ఐ పరశురాం, శ్రీనివాస్ ఎస్ఐ సురేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ బిల్లును వెంటనే రద్దు చేయాలి

**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 12 :**




లేబర్ కోడ్ ,విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తెలుగు తల్లి విగ్రహం వద్ద రాస్తా రోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన బిల్లు విద్యుత్ సవరణ బిల్లులు అమల్లోకి వస్తే మండలాల్లో పనిచేస్తున్న పరిశ్రమల కార్మికులకు రానున్న కాలంలో ఇప్పటివరకు పొందుతున్న హక్కులు చట్టాలు, సౌకర్యాలు లేకుండా పోతాయని అన్నారు. యజమాన్యులు తన ఇష్టానుసారంగా కార్మికుల చేత పనిచేయుచుకుంటాయని, కార్మికులపై మరింత నిర్బంధం పెరుగుతుందని, ప్రశ్నించిన వారికి నోటీసులు ఇచ్చి ఉద్యోగం నుండి తీసేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, తుటి వెంకటేశం, గడ్డమీది నరసింహ, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, నాయకులు లక్ష్మి నరసింహ ,కసిర బోయిన శ్రీశైలం, మల్లేశం, అంగన్వాడి యూనియన్ నాయకులు జ్యోతి, శంకరమ్మ ,సునీత, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా నాయకులు ఉపేందర్, ఎండి హుస్సేన్, మాధవి, స్వాతి, నాయకులు సంతోష్ గౌడ్, స్వప్న, శంకర్, కరుణాకర్ ,గౌరయ్య, నరసింహులు, పరశురామ్, లక్ష్మీ, మాధవి, ఆంజనేయులు, మధు, రాజయ్య పాల్గొన్నారు.

# యాదాద్రిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**జయభేరి, యాదగిరిగుట్ట:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధమైన పర్వత వర్దినీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం ప్రారంభమైన ఉత్సవాలు ఆరు రోజుల పాటు నేత్రపర్వంగా జరగనున్నాయి. ఉదయం ఆలయంలో నిత్యారాధనల అనంతరం స్వస్తివాచనంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయంలో నిత్యారాధనల అనంతరం స్వస్తి వాచనం, విఘ్నేశ్వర పూజ, శుద్ధి పుణ్యాహవచనము, రక్షానబంధనంను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం పారాయణికులు, వేదపండితులు మూలమంత్ర స్తోత్ర,వేద పారాయణములు మంత్ర పుష్ప పఠనములు, అంకురారోపణము, సోమకుంభ,కలశ స్థాపన, దేవతారాధనను వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు శివరాత్రి ఉత్సవాల విశిష్టతను ఆలయ అర్చకులు వివరించారు. ఉత్సవాల్లో నేడు.. శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 13న ధ్వజారోహణం,భేరీ పూజ, దేవతాహ్వానం,అగ్ని పతిష్ఠ నిర్వహించనున్నారు.



# గోమాతకు చికిత్స అందించిన యువకులు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గోమాత కు గాయాలు కావడంతో స్థానిక యువకులు ఆ గోమాతకు గురువారం చికిత్సలు అందించారు. స్థానిక శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానానికి సంబంధించిన గోమాత జీపు ఢీకొని గాయపడింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక యువకులు ఆ గోమాతకు చికిత్స అందించారు. దీంతో పట్టణ ప్రజలు వారిని అభినందించారు.



# మన్యం కొండ హుండీ ఆదాయం రూ.37.64 లక్షలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన హుండీ లెక్కింపు సాయంత్రం 6 గంటలకు ముగిసింది. బ్రహ్మోత్సవాలు ముగిసిన సందర్భంగా దేవస్థానంలో ఈ హుండీ లెక్కించారు .ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి సమర్పించిన హుండీ ఆదాయం రూ. 37 లక్షల 64 వేల 907 రూపాయలు వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వ్యవస్థాపక ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, పాలకమండలి సభ్యులు, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీణ, మహబూబ్ నగర్ ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, సత్యసాయి సమితి మహిళా మండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, ఆలయ సిబ్బంది, దేవస్థానం అర్చకులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమానికి అనుగుణంగా అభివృద్ధి


- **మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (MMC) కమిషనర్‌గా నియమితులైన వినయ్ కృష్ణ రెడ్డి (IAS)కి హృదయపూర్వక అభినందనలు**

**జయభేరి, ఉప్పల్ :**

మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ (MMC) కమిషనర్‌గా నియమితులైన వినయ్ కృష్ణ రెడ్డికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినయ్ కుమార్ రెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో MMC పరిధిలో పరిపాలన మరింత ప్రభావవంతంగా సాగుతూ, ప్రజల సంక్షేమానికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తన నూతన బాధ్యతల్లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, MMC కమిషనర్ వినయ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండారి రాజిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**జయభేరి, ఉప్పల్ :**

ప్రజల కోసమే జీవించిన మహానాయకుడు, పీడిత వర్గాల పక్షాన అండగా నిలిచిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డి సేవామయమైన రాజకీయ ప్రస్థానం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. 79వ జయంతి సందర్భంగా ఉప్పల్ డివిజన్ లో BRS పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన బండారి రాజిరెడ్డి చూపిన మార్గమే తమకు దారిదీపమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బండారి రాజకీయ ప్రస్థానం తరతరాలకు ఆదర్శం

- **ప్రజల కోసమే జీవించిన మహానాయకుడు, పీడిత వర్గాల పక్షాన అండగా నిలిచిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బండారి రాజిరెడ్డి సేవామయమైన రాజకీయ ప్రస్థానం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని వారు తెలిపారు.**




**జయభేరి, ఉప్పల్ :**

దివంగత నేత, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి 79వ జయంతి సందర్భంగా BRS పార్టీ సీనియర్ నాయకులు బోసాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో రామంతపూర్ ప్రభుత్వ పాఠశాల (ZPHS)లో విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్ లు పంపిణీ చేయడం జరిగింది. స్వర్గీయ బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం కృషి చేసిన బండారి రాజిరెడ్డి చూపిన మార్గమే తమకు దారిదీపమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మహేందర్ ముదిరాజ్, గణేష్ యాదవ్, ప్రశాంత్ గౌడ్, ఆనంద్ యాదవ్, టోనీ రాపోల్, శ్రీను, మల్లేష్, ఆకాశ్, సునీల్, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం కు ప్రత్యేక బస్సులు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ విజయకుమారి గురువారం ఓ ప్రకటనలో తెలియజేసినారు. దేవరకొండ నుంచి ఈనెల 14,15, 16 తేదీల్లో రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపిస్తున్నట్లు చెప్పారు. ఎక్స్‌ప్రెస్ బస్సు ఛార్జీలు పెద్దలకు రూ.440, పిల్లలకు రూ.250, డీలక్స్ బస్సులకు రూ.500, పిల్లలకు రూ.280 ఛార్జీలు వర్తిస్తాయని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం పాతాళ గంగ వరకు వర్తిస్తుందన్నారు. దేవరకొండ ప్రాంత భక్తులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తండ్రిని హత్య చేసిన కుమారుడు అరెస్ట్ చేసిన షాద్ నగర్ పోలీసులు

- మీడియాకు వివరాలు వెల్లడించిన షాద్ నగర్ సిఐ విజయ్ కుమార్

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 12 :**




రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ పరిధిలో సంచలనం సృష్టించిన తండ్రి హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. తన తండ్రిని హత్య చేసిన కుమారుడిని షాద్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలు ఇలా.. ఫిర్యాదుదారురాలు మెగావత్ సోనీ తన భర్త పాల్త్యవత్ బాలు (43), వృత్తి వ్యవసాయం, నివాసం దేవునిబండ తండా, ఫరూక్‌నగర్ మండలం, 2026 ఫిబ్రవరి 10వ తేదీన కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో తన కుమారుడు పాల్త్యవత్ మోహన్ గుండు పై అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఫిబ్రవరి 12 ఉదయం సుమారు 9:30 గంటలకు నిందితుడు తన ఆటోలో పారిపోతుండగా కేశంపేట్ ఎక్స్ రోడ్డు, యాదాద్రి హోటల్ సమీపంలో పోలీసులు పట్టుకున్నారు.

విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. తన చెల్లెలి పెళ్లి కోసం తండ్రి పేరున్న 5 గుంటల భూమిని అమ్మాలని కోరగా తండ్రి నిరాకరించడంతో ఇద్దరి మధ్య గొడవలు జరిగాయని తెలిపాడు. ఈ నేపథ్యం లో ఫిబ్రవరి 08న తండ్రిని ఆటోలో తీసుకెళ్లి, షాద్‌నగర్‌లో మద్యం తాగించి, అనంతరం నేరెళ్ల చెరువు గ్రామ శివారులోని చెరువు గుంతలో తోసివేసి హత్య చేసినట్లు వెల్లడించాడు.

**పోలీసుల పర్యవేక్షణలో కేసు ఛేదించిన..**

ఈ కేసు విచారణ షాద్‌నగర్ డీసీపీ సిహెచ్ శిరీష, ఏసీపీ ఎస్ లక్ష్మీనారాయణ, కె. విజయ్ కుమార్ పర్యవేక్షణలో జరిగింది.

విచారణాధికారి ఎస్ వెంకటేశ్వర్లు డిఐ, సుశీల డబ్ల్యు ఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు,పీసీలు బాల్‌రాజు, మోహన్, రాజేష్, జోత్స్న, నరేందర్ తదితరులు కీలక పాత్ర పోషించారు. వారికి పై అధికారుల ద్వారా రివార్డులు అందిస్తామని పట్టణ సీఐ పేర్కొన్నారు.

---



## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను

**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 12 :**

గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు సర్పంచ్ బానోతు బులి వీరన్న అన్నారు. గురువారం ములకలపల్లి గ్రామపంచాయతీ 8వ వార్డు బొజ్జా తండా, కీమ్యా తండా నుండి తుర్కపల్లి మండల కేంద్రానికి సబ్ స్టేషన్ వరకు ఉన్న పానాది రోడ్డుకు ఉన్న చెట్లను తొలగించి తండావాసుల సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు, వార్డు సభ్యులు బానోతు వెంకటేష్, భానోతు భాస్కర్, కారోబార్ శ్రీశైలం యాదవ్, పెద్ద గొల్ల సాయి యాదవ్, సురేందర్, బాలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు సన్మానోత్సవం



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 12 :**

తుర్కపల్లి మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచుల ఈసీఐఎల్ లోని కోరల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞాపకతో పాటు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలానికి అతి చేరువలో ఉన్న ఈసీఐఎల్ లోని 50 పడకల మహిళలు, పిల్లల కు అన్ని రకాల వైద్య సేవలు అందించే కోరల్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ సర్పంచ్ సోన్నాయిల రఘు, బిలియా నాయక్ తండా సర్పంచ్ మోతీరాం, బద్దూ తండా సర్పంచ్ కవిత, ధర్మారం సర్పంచ్ రజనీ, పల్లె పహాడ్ సర్పంచ్ పాంగల పవనీత బాలకృష్ణ, గొల్లగూడెం సర్పంచ్ రమేష్, మాదాపురం సర్పంచ్ సీతరాజు, చిన్న లక్ష్మాపురం సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 12:**

తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులతో 7.5 లక్షల విలువ గల సిసి రోడ్డు పనులను ఎస్సీ కాలనీలో సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక నిధులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముడావత్ పార్వతి చిన్న నాయక్, వార్డు సభ్యులు నరేష్, సరిత రమేష్, సునీత నవీన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామ యువకులు నరేష్ నాయక్, మోత్కుపల్లి రవి, నాగరాజు, స్వామి, వంశీ, బాలకృష్ణ, శ్రీను, పోచయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**జయభేరి, పీ ఏ పల్లి :**

పీఏ పల్లి మండలం లో పోతిరెడ్డిపల్లి, అంగడిపేట గ్రామం నుండి 200 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ సమక్షంలో చిలకమర్రి గ్రామం ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీలో చేరికలు కాంగ్రెస్ పార్టీకి బారీ షాక్ పి ఏ పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీ లో బారీగా చేరికలు వందలాదిగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఖాయం కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీ చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిలియా నాయక్, కిషన్ నాయక్, పీఏ పల్లి మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---



## పిఆర్ టియుటిఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యుడిగా అశ్విని చంద్రశేఖర్

**జయభేరి, దేవరకద్ర :**

పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యుడిగా అశ్విని చంద్ర శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ లు లిఖిత పూర్వకంగా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల లో ఎస్ జి టి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అశ్విని చంద్రశేఖర్ 2002 లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధుల్లో చేరిన నాటి నుంచి పి ఆర్ టి యు ప్రాథమిక సభ్యులుగా , క్రియాశీలక కార్యకర్తగా, హన్వాడ మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా, జిల్లా ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా వివిధ హోదాల్లో పనిచేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమానికి పి ఆర్ టి యు పటిష్టతకు తనదైన శైలి లో కృషి చేశారు. యూనియన్ బలోపేతానికి చంద్రశేఖర్ అందిస్తున్న సేవలను గుర్తించిన జిల్లా,రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ పి ఆర్ టి యు అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ పటిష్ఠతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అశ్విని చంద్రశేఖర్ అన్నారు. సోషల్ మీడియా కమిటీ సభ్యులు గా తన నియామకానికి సహకరించిన శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ ఈ, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్, జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి, దేవరకద్ర మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ లకు అశ్విని చంద్రశేఖర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కర పత్రాలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

**జయభేరి, దేవరకొండ :**

19న జరిగే శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి కర ప్రతాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారీ శోభా యాత్ర, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు, గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, 18 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, దేవరకొండ బి ఆర్ ఎస్వి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,పగిడిమర్రి నాగరాజు,పగిడిమర్రి సతీష్, వడత్య బాలు,ముదిగొండ హరిదాస్,తదితరులు పాల్గొన్నారు.

---

# కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్

**జయభేరి, పరవాడ:**




పరవాడ లంకెలపాలెం సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం లంకెలపాలెం పరవాడ బ్రిడ్జి పై భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సమ్మె కార్మికులు వేతనాలు కోసం కాదని దేశాన్ని రక్షించడానికి కార్మిక చట్టాలను రక్షించుకోవడానికి చేసే పోరాటమని గని శెట్టి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేక చర్యలకు మోడీ సర్కార్ దిగజారిందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలుగా మార్చే చర్య అన్నారు. అనేక దశాబ్దాలుగా కార్మిక వర్గం పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి వాటి స్థానంలో కార్మిక హక్కులను అణిచివేయడానికి ఈ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. దీనివలన కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ వంటి సామాజిక భద్రతా పథకాలకు కేంద్రం బలహీన పరచడమే అన్నారు. కార్మికులకు పని గంటలు 12 గంటలకు పెంచే ప్రణాళికలు చేయడం దుర్మార్గం అన్నారు. అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను మోడీ ప్రభుత్వం ఉల్లంఘించడమే అని గని శెట్టి విమర్శించారు. పరిశ్రమల్లో పని గంటలు పెంచడం కార్మికుల ఆరోగ్యాలను నాశనం చేయడమే అవుతుంది అన్నారు. బ్రిటిష్ కాలం నుండి భారత కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరించాలని కాలరాయాలని చూస్తే కార్మిక వర్గం చూస్తూ సాహించదని గని శెట్టి హెచ్చరించారు.

ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, వైయస్సార్ పార్టీలు కేంద్ర మోడీ ప్రభుత్వానికి కార్మిక చట్టాలు సవరించిన చట్టాలను తీసివేసిన మద్దతు పలకడం సిగ్గుచేటు అన్నారు. కార్మిక వర్గం వైపు ఉంటారా కార్పొరేట్ సంస్థలు పక్కన ఉంటారు ఈ రాజకీయ పార్టీలు తేల్చుకోవాలని గని శెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మా కార్మికులు, ముఠా కార్మికులు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, మినీ వ్యాన్ డ్రైవర్లు,సిఐటియు నాయకులు టీ మల్లేశ్వరరావు, దేవకిషోర్, లక్ష్మణరావు, కృష్ణ, వెంకట్రావు, చిన్నారావు, రమణ, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరవాడ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

---

# భవనం నిర్మాణమునకు విరాళాలు

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సేవాసదనం నిర్మాణ నిధికి ఈ రోజు జరిగిన సమావేశంలో సభ్యులు ఇరుగదిండ్ల లింగమ్మ ఫ్యామిలీ పెన్షనర్ భర్త కీర్తిశేషులు ఇరుగదిండ్ల సత్తయ్య జ్ఞాపకార్థం వారి కూతురు రాధతో వచ్చి రూపాయలు 10,116 కోశాధికారి పంగునూరు లింగయ్యకు అందజేసినారు. సభ్యులు దొడ్డి సుధాకర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు రూపాయలు 5,116 కార్యదర్శి అంకం చంద్రమౌళికి అందజేసినారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ మాట్లాడుతూ సభ్యుల ఆర్థిక సహకారం వెలకట్టలేనిది, పూర్తిగా సభ్యుల చందాల ద్వారా మొదటి అంతస్తూ నిర్మిస్తున్నాము. దాతలకు కృతజ్ఞతలు తెలిపినారు. దాతలు మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం బాధ్యులు ఎల్లపుడు ఎల్లవేళలా మాకు అందుబాటులో ఉండి అన్ని రకాల సహకారం అందిస్తున్నారు. వారి సేవలను వెలకట్టలేము అన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ ఫిబ్రవరి చివరి వరకు పెన్షనదారులందరు తమ లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పించాలి అన్నారు. లేకున్నా మార్చి పెన్షన్ నిలుపుదల చేస్తారు అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి, మునిని వీరయ్య, అప్పం వీరయ్య, అలంపల్లి శ్రీనివాసులు, లక్ష్మణాచారి, రహమత్ బేగం,లక్ష్మయ్య, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజలందరికీ శివుని ఆశీస్సులు ఉండాలి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రామలింగేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులు
- అభిషేకం చేసిన ఎమ్మెల్యే శంకర్, అనురాధ దంపతులు

**జయభేరి, షాద్ నగర్ :**



తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత మహిమా నిత్వమైన, స్వయంభూ లింగం శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఆయన సతీమణి అనురాధ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం రామేశ్వరంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ నిర్వహణ అధికారి శివ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ దంపతులతో స్వామి వారికి అభిషేకం చేయించారు. ప్రజలందరినీ చల్లగా చూసే స్వామి ముక్కంటి శివయ్య అని ఆయన ఆశీసులు భక్తులపై ఎల్లవేళలా ప్రసరిస్తాయని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.

ఆయన కరుణా కటాక్షాలతో ప్రభుత్వం ప్రజలను చల్లగా పాలిస్తుందని అన్నారు. శివరాత్రి మహాదిన పర్వాన బ్రహ్మోత్సవాలు ప్రభుత్వము అత్యంత వైభవంగా నిర్వహిస్తుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు.

# ఉద్యోగ భద్రతలేని లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి

- కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే కుట్ర

**జయభేరి, చింతపల్లి, ఫిబ్రవరి 12 :**




కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ 10 కేంద్ర, రాష్ట్ర కార్మికసంఘాలు ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికసంఘాలు, కార్మికచట్టాలు లేని దేశంగా మార్చాలని ప్రయత్నిస్తుంది కార్మికుల్ని నిరాయుదులను చేసే విధంగా పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు బంగారుపళ్లెంలో పెట్టి, బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైంది, అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసింది, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోట్లను ఆరు సంవత్సరాల క్రితమే తెచ్చింది, వాటికి వ్యతిరేకంగా ఇప్పటి కే నాలుగు సార్లు దేశ వ్యాప్తంగా నిరసనలు సమ్మెలు చేపట్టి ఇంతకాలం వాటిని అమలు చేయకుండా వ్యతిరేకించాం, కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుతో కార్పొరేట్ సంస్థల సులభతర వ్యాపారానికి ద్వారాలు తెరిచింది. కార్పొరేట్ల ప్రయోజనాలు వారి లాభాలు పెంచేందుకు 2025 నవంబర్ 21న లేబర్ సభలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ లేబర్ కోడ్స్ వల్ల ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాటివిటీ పెన్షన్, ప్రసూతి ప్రయోజనాలు వంటి అన్ని ప్రయోజనాలు కనుమరుగవుతాయి, ఈ కోడ్ అమలు అయితే అధికశాతం కార్మికులకు చట్టపరంగా సామాజిక భద్రత పరిధి నుంచి గెంటి వేయబడతారు, లేబర్ కోడ్ ల వలన అసంఘటిత రంగ కార్మికులకు అనేక ప్రయత్నాలు లభిస్తాయని మోడీ ప్రచారం చేస్తుంది. భవన ఇతర నిర్మాణ కార్మికులకు ఇతర లేబర్ వెల్ఫేర్ బోర్డులో పేర్కొన్న పథకాలు ఎలా అమలు చేస్తారని అంశంలో లేబర్ కోడ్స్ లు నిర్దిష్టమైన ప్రస్తావన లేదు, అలాగే అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నం భోజనం, ఉపాధి హామీ, నేషనల్ హెల్త్ మిషన్ లాంటి స్కీములలో పనిచేస్తున్న వారిని కనీసం కార్మికులుగా కూడా గుర్తించలేదు, కార్పొరేట్ యజమానులు కార్మికుల శ్రమను, దేశ సంపదను దోచుకునేందుకు, బానిసత్వంలోకి నెట్టేందుకు ఈ లేబర్ కోడ్లు దోహదం చేస్తాయి. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలి లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి, సమ్మెతోనే పాలకవర్గానికి సమాధానం చెప్పాలని నేడు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి, ఇందులో భాగంగా నేడు చింతపల్లిలోని అంబేద్కర్ విగ్రహం ముందు అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, సిపిఐ, సిపిఎం నాయకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్మిక వర్గం ఆధ్వర్యంలో సమ్మె చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అలమోజు మల్లయ్య, సిపిఐ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, చింతపల్లి సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు యాచారం శ్రీశైలం, సీత యాదయ్య, ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ శంశోద్దిన్, డివిజన్ అధ్యక్షుడు వట్టేపు శివకుమార్, సిపిఎం నాయకులు ఉడుకుంట్ల రాములు,పోలే యాదయ్య, ఆశా వర్కర్లు రమాదేవి, సరిత, జయమ్మ, భారతమ్మ, వీణ, అలివేలు, పద్మావతి, అంజలి, సల్మా, బక్కమ్మ, ఆశావర్కర్లు పార్వతి, పద్మ, విమల, అంజమ్మ, పుష్పలత, మల్లీశ్వరి, సునీత, లావణ్య, వెంకటమ్మ, జ్యోతి, అస్మా బేగం, చంద్రకళ, వ్యవసాయ మార్కెట్ కార్మికులు సిద్ధ వెంకటయ్య, కృష్ణయ్య, యాదయ్య, హరికృష్ణ, రామయ్య, పర్వతాలు, అబ్బయ్య, గిరి మొదలైన వారు పాల్గొన్నారు.

# సీసీ కళ్లతో ఇంటర్ పరీక్షలు

**జయభేరి, హైదరాబాద్ :**



తెలంగాణలో 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 17వ తేదీ వరకు జరగనున్న సంగతి తెలిసిందే. ఇక ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయి. సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఇంటర్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గత ఏడాది నుంచే కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించామన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టి సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూమ్‌లో మానిటర్ చేస్తుంటారు. సరిగ్గా ఇదే మాదిరి ఇంటర్ పరీక్షలను కూడా నిర్వహిస్తున్నామని కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు. అయితే ఎన్నికలు ఒక్క రోజు మాత్రమే ఈ విధానం ఉంటుంది. కానీ 2 వారాల పాటు జరిగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు, మూడు వారాలు నిర్వహించే థియరీ పరీక్షలు అన్ని రోజుల్లో సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూమ్‌లో మానిటర్ ఉంటుందని వివరించారు.గతేడాది కొన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలను ఇన్‌స్టాల్ చేయలేదని, ఈసారి అకడమిక్ క్యాలెండర్ మొదలైనప్పటి నుంచి సర్క్యులర్ జారీ చేసిటన్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల మేనేజ్మెంట్లు దీనిలో భాగస్వామ్యమయ్యాయని అన్నారు. కాలేజీల్లోని ఈ కెమెరాలను కంట్రోల్ రూమ్ సర్వర్‌తో అనుసంధానం చేసుకున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల్లో 1440 సీసీ కెమెరాలు ఉన్నట్లు తెలిపారు. బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమెస్ట్రీ ల్యాబ్‌తో పాటు ప్రశ్న పత్రం ఓపెన్ చేసే గదుల్లో, మార్కులు వేసే ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మానిటరింగ్‌కు కమాండ్ కంట్రోల్లో 100 మంది స్టాఫ్ ఉన్నారని ఆయన తెలిపారు. మొత్తం 36 స్క్రీన్లు అందుబాటులో ఉండగా.. ఒక్కో స్క్రీన్‌కు ముగ్గురు స్టాఫ్‌లను కేటాయించామని అన్నారు.ప్రశ్న పత్రం ఓపెన్ చేసినప్పటి నుంచి పరీక్ష పూర్తయ్యే వరకు వీరు నిరాటంకంగా మానిటరింగ్ చేస్తారని బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. ఈ ప్రక్రియలో ఏ సెంటర్లలో అయినా స్లిప్స్ వచ్చినట్లు గుర్తించినా, కాపీ కొడుతున్నట్లు మానిటరింగ్‌లో తేలితే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. వీరితో పాటు ప్రతి జిల్లాలో డీఈసీ (డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ)కి సంబంధించిన ఫ్లైయింగ్ స్క్వాడ్స్, సిటింగ్ స్క్వాడ్స్ పూర్తిగా అందుబాటులో ఉంటారు. వీరి విధులను కూడా సీసీ కెమెరాల ద్వారా మోనిటరింగ్ ఉంటుంది. మోనిటరింగ్‌కి ముందు స్పెల్ ప్రక్రియ జరిగినట్లు తెలిపారు. ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు సుమారు 968 సెంటర్లలో ఈ పరీక్ష ప్రక్రియ జరిగింది. ఈ మానిటరింగ్ సమయంలో ఏదైనా పరీక్షా కేంద్రం తప్పుజరిగినట్లు అధికారులు గుర్తిస్తే అప్పటి కప్పుడు ఇన్స్పెక్షన్ టీమ్‌ను పంపించి, వారి రిపోర్టు ఆధారంగా అక్కడి ఎగ్జామినర్‌ను రీకాల్ చేస్తున్నామన్నారు. ఏదైనా కంప్లైంట్స్ వస్తే మాల్ ప్రాక్టీస్ కమిటీ అందరినీ రిఫల్ చేస్తుందని, పైగా సీసీ కెమెరాల ఫుటేజీ ఒక నెల రోజులపాటు ఉంటుందని వివరించారు. పరీక్షలు రాస్తున్న సమయంలో విద్యార్థులు కదిలిన ప్రతి సారీ ఓ గ్రీన్ లైట్ వెలుగుతుందని, దీంతో ఆ విద్యార్థిపై నిఘా పెట్టడం మరింత సులభతరం అవుతుందని తెలిపారు.




## నకిలీ గ్రూపుల గుట్టురట్టు 8 మంది సస్పెన్షన్

**జయభేరి, పల్నాడు :**

పల్నాడు జిల్లా మెప్మా విభాగంలో నకిలీ స్వయం సహాయక సంఘాల పేరిట సాగుతున్న భారీ అవినీతి బట్టలు అయింది. లేని గ్రూపులను సృష్టించి బ్యాంక్ రుణాలను కాజేస్తూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినట్లు అధికారులు గుర్తించారు. ప్రాథమిక విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు మెప్మా పీడీ మురళీకృష్ణ ఎనిమిది మంది సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది.

## జగ్గారెడ్డిపై కేసు నమోదు చేయాలి

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్

**జయభేరి, సంగారెడ్డి :**

జగ్గారెడ్డి ప్రజాస్వామ్యానికి అవమానించి ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడం తన జన్మహక్కు అన్నట్లుగా వ్యవహరించారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగ్గారెడ్డిని అదుపులో పెట్టడంలో అధికార వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. సంగారెడ్డిలో పోలింగ్ సందర్భంగా పోలీసులు, ఎన్నికల సిబ్బంది, ఓటు వేయడానికి వచ్చిన సాధారణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన జగ్గారెడ్డి ప్రవర్తన అత్యంత బాధాకరమని అన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందిపై దాడికి దిగేలా ప్రవర్తించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు వెంటనే జగ్గారెడ్డి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

- సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం




**జయభేరి, రంగారెడ్డి :**

రాజేంద్ర నగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ కార్పొరేషన్లో కలపడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసనలకు దిగారు. ప్రజాభిప్రాయం సేకరించకుండా జీహెచ్ఎంసీలో శివారు ప్రాంతాలను విలీనం ఎలా చేస్తారు అంటూ బీఆర్ఎస్ శ్రేణుల నిరసన. కాంగ్రెస్ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన.. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసారు బీఆర్ఎస్ నాయకులు. తక్షణమే ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ప్రజాభిప్రాయం సేకరించాలని డిమాండ్ చేసారు.

# తెరపైకి షుగర్ మమ్మీలు

**జయభేరి, హైదరాబాద్ :**

ఒక మనిషి ప్రకృతి సిద్ధంగా నడుచుకుంటే అన్ని బాగానే ఉంటాయి. విధానాలపరంగా వ్యవహరిస్తే ఇబ్బందులు అనేవి తలెత్తకుండా ఉంటాయి. అదే మనిషి డబ్బు మాయలో పడి.. స్టేటస్ సింబల్ మాయలో పడి ప్రకృతికి విరుద్ధంగా నడుచుకుంటే.. ఆ తర్వాత అన్ని ప్రతికూల ఫలితాలు వస్తుంటాయి.డబ్బు అనేది మనిషిని ఆడిస్తూ ఉంటుంది. అవసరాలనేవి మనిషివిని మరోవైపు నడిచేలా చేస్తాయి. డబ్బు లేకుండా మనిషి జీవించలేడు. అవసరాలు తీరకుండా మనుగడ సాగించలేడు. డబ్బు అనేది కొంతమందికి ప్రాధాన్యమైన అవసరమైతే.. మరికొందరికి జీవితం. ప్రాధాన్యమైన అవసరం లాగా డబ్బులు భావించేవారు జీవితాన్ని సుఖవంతంగా సాగిస్తుంటారు. కానీ జీవితమే అనుకునే వారు మాత్రం డబ్బు చుట్టూ పరిభ్రమిస్తుంటారు.డబ్బు చుట్టూ పరిభ్రమించడం మొదలైతే ఆ తర్వాత మనిషి తన ఆకృతిని.. తన అలవాట్లను.. తన వ్యవహారాలను పూర్తిగా మార్చుకోవాల్సి ఉంటుంది. డబ్బు కోసం "మనీ"షిగా మారాల్సి ఉంటుంది. డబ్బు అనేది మనిషిని ఆడించిన తర్వాత.. మనిషి చాలా వాటికి దూరమవుతూ ఉంటాడు. అందులో సంసార జీవితం కూడా ఉంటుంది. డబ్బు, కెరియర్, ఆస్తుల సంపాదన వ్యవహారాలు మనిషిని ఊపిరి తీసుకోకుండా చేస్తున్న నేపథ్యంలో చాలామంది 30 సంవత్సరాలు దాటేవరకు కూడా పెళ్లి చేసుకోవడం లేదు. గతంలో ఈ జాబితాలో పురుషులు ఉండేవారు. ఇప్పుడు మహిళలు కూడా చేరిపోయారు.పురుషులలో రిచ్ డాడిస్ అనేవారు విపరీతమైన కరువులో ఉంటారు. సో కాల్డ్ రిచ్ షుగర్ డాడీస్ 40 నుంచి 50 సంవత్సరాలు వచ్చేదాకా పనిచేస్తూనే ఉంటారు. కెరియర్ కోసం కష్టపడుతూనే ఉంటారు. ఎప్పుడో వారి వయసులో 15 సంవత్సరాల ప్రాయం ఉన్నప్పుడు కోరికలు మొదలవుతాయి. కనీసం 30 సంవత్సరాలు వచ్చేదాకా పెళ్లి కూడా చేసుకునే అవకాశం ఉండదు. వివాహం తర్వాత కోరికలు తీసుకోవడానికి సమయం ఉండదు. జుట్టు తెల్లగా అయ్యేవరకు సంపాదనలోనే అసలు కాలం కాస్త పూర్తవుతుంది. అప్పటికి వయసు అయిపోతుంది. శరీరానికి షుగర్ అనేది తగిలిన తర్వాత.. ఆ డాడి లకు షుగర్ బిడ్డలు తగులుతుంటారు. అందుకే షుగర్ కావాలని శరీరం కోరుతూ ఉంటుంది. వివాహం చేసుకొని డాడీలు అవ్వకుండా.. వయసు పెరిగిన తర్వాత షుగర్ కోసం తాపత్రయపడుతుంటారు. ఇక్కడ ఈ షుగర్ దాడిలతో వ్యవహారం సాగించేవారు కూడా అదే సమస్యతో ఉంటారు.షుగర్ దాడిల గురించి తెలుసుకున్నాం కదా.. ఇప్పుడు షుగర్ మమ్మిల గురించి కూడా మాట్లాడుకోవాలి. పైన చెప్పిందే వీరికి కూడా వర్తిస్తుంది. ఎందుకంటే నేటి కాలంలో ఆకాశంలో సగం.. అన్నిట్లోనూ సగం అని మహిళలు గట్టి నినాదంతో ముందుకు వెళ్తున్నారు. కెరియర్లో స్థిరపడిన తర్వాత అన్నీ అనుకుంటున్నారు. కానీ అప్పటికే సగం వయసు దాటిపోతుంది. ఇక అప్పుడు పెళ్లి చేసుకోవాలనే కోరిక కూడా చాలామందిలో చచ్చిపోతోంది. ఫలితంగా వారు షుగర్ మమ్మీలుగా మారిపోతున్నారు. దేహం పోరు పెట్టినప్పుడు.. తప్పదు కాబట్టి వారు అదేదారిలో వెళ్తున్నారు. ఇది నైతికమా? అనైతికమా? అనే ప్రశ్నలకు ఆస్కారం లేని వ్యవహారం.దాహం వేస్తే నీళ్లు తాగుతాం. ఆకలి వేస్తే ఆహారం తింటాం. నిద్ర వస్తే పడుకుంటాం. దేహంలో సెగలు రగిలితే.. వాటిని తగ్గించుకునే ప్రయత్నం చేస్తాం. ఇందులో నీతికి.. ఇతర సిద్ధాంతాలకు తావులేదు.షుగర్ డాడి అనేది వెస్ట్రన్ కల్చర్. షుగర్ మమ్మి కూడా అదే బాపతు. కాకపోతే ఈ కల్చర్ మన హైదరాబాద్ నగరంలో విస్తృతంగా ఇప్పుడు కనిపిస్తోంది.



## వైస్సార్సీపీ నాయకుడు సుందరపును పరామర్శించిన గండి

**జయభేరి, పరవాడ:**

పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ప్రచార విభాగం అధ్యక్షుడు సుందరపు అప్పారావు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చెసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని లంకెలపాలెం వారి నివాసానికి వెళ్ళి పెందుర్తి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గండి రవికుమార్ పరామర్శించారు. సుందరపు ఆరోగ్య విషయాలు తెలుసుకొని కొన్ని సూచనలు తెలియజేసారు సుందరపు కలిసిన వారిలో గండితో పాటు పరవాడ మండల జడ్పీటీసీ పైలా సన్యాసి రాజు,స్థానిక వైకాపా నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటీ ఏమేండమెంట్ బిల్ పై నిరసన తెలియజేసిన ఏపీ ట్రాన్సకో సంఘ సభ్యులు



**జయభేరి, గాజువాక :**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎలక్ట్రిసిటీ ఏమేండమెంట్ బిల్ 2025 మరియు జాతీయ ఎలక్ట్రిసిటీ పాలసీ డ్రాఫ్ట్ బిల్ 2026 కు నిరసనగా ఏఐపిఈఎఫ్ మరియు ఎన్సిసిఓఈఈఈ పిలుపు మేరకు గాజువాక ఏపీ ట్రాన్సకో విద్యుత్ శాఖ జోనల్ కార్యాలయం నందు ఏపిఎస్ ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ గాజువాక బ్రాంచ్ జనరల్ సెక్రటరీ జి. రాంబాబు అధ్యక్షతన మధ్యాహ్న భోజన విరామ సమయంలో బిల్ కు వ్యతిరేఖముగా ప్లకార్డ్స్ పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సి.ఎచ్ విద్యా సాగర్ బాబు, మరియు జోనల్ పరిధిలో ఇంజనీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంకు సమావేశానికి హాజరైన కన్నయ్య శెట్టి



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి చెందిన స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్, ప్రముఖ వ్యాపారి కన్నయ్య శెట్టి హైదరాబాద్ లో గురువారం జరిగిన అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ల సమావేశానికి హాజరయ్యారు. హైదరాబాద్ లోని ఆబిడ్స్ లో రాయల్ ఇన్ హోటల్ లో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కన్నయ్య శెట్టి హాజరయ్యారు.

## భవనాల నిర్మాణాల కోసం భూమి పూజ



**జయభేరి, దేవరకొండ :**

వావిల్ కోల్ గ్రామపంచాయతీ పరిధిలో వావిల్ కోల్, రుద్రాయగూడెం, వడ్డెర గూడెం కొరకు ఇక్కడ మహిళా సంఘాల సమావేశం కోసం సంఘం రెండు V.O. బిల్డింగులు సాంక్షన్ అయినాయి. వావిల్ కోల్ రుద్రాయగూడెంలో భవనాల నిర్మాణాల కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఒక్కొకటి పది లక్షల రూపాయలు చొప్పున సాంక్షన్ కావడం జరిగింది. భూమి పూజ కార్యక్రమంలో సర్పంచి పేరువాళ్ళ రజిత జంగారెడ్డి ,ఉపసర్పంచి గంజి సైదమ్మ , వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు గ్రామ సెక్రెటరీ ఎన్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా లో రోడ్డు ప్రమాదంలో కర్నూలు యువతి మృతి

- రూ 262 కోట్ల భారీ పరిహారం ప్రకటించిన అధికారులు

**జయభేరి, కర్నూలు :**

అమెరికాలో పోలీస్ అధికారి నిర్లక్ష్యంతో మరణించిన కర్నూలు అమ్మాయి కుటుంబానికి రూ.262 కోట్ల భారీ పరిహారం ప్రకటించారు. 2023 జనవరిలో సియాటెల్లో రోడ్డు దాటుతున్న జాహ్నవి (23) అనే యువతిని పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొట్టింది. తరువాత "ఆమె చనిపోయింది, ఆమె చాలా మాములు మనిషి, 11 వేల డాలర్లు ఇస్తే సరిపోతుందని పోలీసు అధికారులన్నారు. పోలీస్ అధికారి నిర్లక్ష్యంతో మరణించిన జాహ్నవి కుటుంబానికి రూ.262 కోట్ల భారీ పరిహారాన్ని ఇవ్వనున్నట్లు సియాటెల్ నగర యంత్రాంగం ప్రకటించింది.




# రామ్ చరణ్ – ఉపాసన దంపతులకు కవలల ఆనందం

**పిల్లల పేర్లు బయటపెట్టిన కుటుంబ సభ్యులు**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఆయన సతీమణి ఉపాసన కొణిదెల దంపతులు ఇటీవల పండంటి కవలలకు జన్మనివ్వడంతో మెగా కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. జనవరి 31న ఉపాసన ఒక మగ బిడ్డకు, ఒక ఆడ బిడ్డకు జన్మనివ్వగా ఈ శుభవార్త తెలిసిన వెంటనే అభిమానులు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రి వద్దకు వేలాది మంది అభిమానులు చేరుకుని రామ్ చరణ్–ఉపాసన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అనంతరం ఉపాసన తన కవల పిల్లలతో ఇంటికి చేరగా, సంప్రదాయబద్ధంగా నామకరణ మహోత్సవాన్ని కూడా కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో నిర్వహించినట్లు సమాచారం. పండితుల సూచనలు, జాతక వివరాల ప్రకారం పిల్లలకు పేర్లు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కూతురికి "అన్వీరా దేవీ", కుమారుడికి "శివరామ్" అనే పేర్లు పెట్టినట్లు కుటుంబ వర్గాలు వెల్లడించాయి. అన్వీరా దేవీ అనే పేరుకు ధైర్యవంతురాలైన అమ్మవారు అనే అర్థం వస్తుందని చెబుతున్నారు. ఇక కుమారుడి పేరులో మెగాస్టార్ చిరంజీవి అసలు పేరులోని "శివ" పదాన్ని, రామ్ చరణ్ పేరులోని "రామ్" పదాన్ని కలిపి "శివరామ్"గా నామకరణం చేసినట్లు సమాచారం. ఈ పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మెగా అభిమానుల నుంచి విపరీతమైన స్పందన పొందుతున్నాయి. ఇక సినీ విషయానికి వస్తే ప్రస్తుతం రామ్ చరణ్ గ్రామీణ క్రీడల నేపథ్యంలోని స్పోర్ట్స్ డ్రామా చిత్రం పెద్దిలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సనా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే మీర్జాపూర్ ఫేమ్ నటుడు దివ్యేందు త్రిపాఠి, జగపతి బాబు, కమెడియన్ సత్య తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. మొదట మార్చి 26న విడుదల చేయాలని భావించిన ఈ చిత్రాన్ని అనివార్య కారణాల వల్ల ఏప్రిల్ 30కు వాయిదా వేసినట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. మెగా అభిమానులు ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు.

# నాగబంధం కోసం..



1750 నేపథ్యంలో మైథలాజికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న చిత్రం 'నాగబంధం'. విరాట్‌కర్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 15న మహాశివరాత్రి సందర్భంగా అగ్ర హీరో మహేష్‌బాబు టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. 1750 నాటి ఈ కథలో నాగబంధం సంప్రదాయంతో ముడిపడి ఉన్న పురాతన రహస్యాలను అద్భుతంగా ఆవిష్కరించారని, విజువల్స్ కట్టిపడేస్తాయని, వెండితెరపై ప్రేక్షకులు ఓ సరికొత్త ప్రపంచాన్ని వీక్షించిన అనుభూతికి లోనవుతారని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్, సంగీతం: అభే, జునైద్ కుమార్, నిర్మాతలు: కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: అభిషేక్ నామా.

# రాజా సాబ్ బ్యూటీ అదరగొట్టిందిగా..!



రిద్ధి కుమార్.. లవర్ సినిమాతో చలన చిత్ర అరంగేట్రం చేసింది. రాజ్ తరుణ్ సరసన కథానాయకిగా ఈ మూవీలో అందం, అభినయంతో కట్టిపడేసింది. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది రిద్ధి. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇందులో అర్చరీ ప్లేయర్‌గా కనిపించింది. అతర్వాత రీసెంట్‌గా రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమాలో కనిపించి అలరించింది. ఈ బ్యూటీ హిందీ, మరాఠీ, మలయాళ ఇలా చాలా భాషల్లో వెబ్ సిరీస్‌లలో నటించి మెప్పించింది. అంతే కాకుండా పలు సినిమాల్లో కీలక పాత్రల్లో కూడా నటించి మెప్పించింది. తన అందంతో నటనతో ఎంతో మంది అభిమానుల మనసు దోచుకుంది. రాజా సాబ్ సినిమాలో తన అందాలతో మెప్పించింది ఈ అమ్మడు. ఈ సినిమా మిక్స్ టాక్ సొంతం చేసింది. దాంతో ఈ ముద్దుగుమ్మ ఆశలు అడియాశలయ్యాయి. రాజా సాబ్ సినిమా విజయం సాధించి ఉంటే ఈ అమ్మడు తెలుగులో స్టార్‌డమ్ సొంతం చేసుకునేది. కానీ రాజా సాబ్ డిజాస్టర్ టాక్ తెచ్చుకోవడంతో రిద్ధి కుమార్ ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. ఇక సోషల్ మీడియాలో ఈ అమ్మడు తన ఫోటోలతో కవ్విస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు నెటిజన్స్ కు మతిపోగొడుతోంది.



# ఇది అరుదైన కలయిక

'ఇందులో నా పాత్ర పేరు మిత్ర. తను సరదాగా ఉండే మధ్యతరగతి అమ్మాయి. బాగా మాట్లాడుతుంది. అనుకున్నది చేసేస్తుంది. కొత్తగా ఆలోచిస్తుంది. జాబ్ కోసం చెన్నై వస్తుంది. ఇందులో 'చెప్తా చెప్తా..' అనేది నా ఊతపదం. సినిమా పూర్తయ్యేలోపు ఈ మాట చాలాసార్లు వింటారు. దర్శకుడు అశ్విన్ నా పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారు' అని మానస వారణాసి పేర్కొన్నది. సంతోష్ శోభన్‌కు జోడీగా ఆమె నటించిన రొమాంటిక్ లవ్‌స్టోరీ 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకుడు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందింది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో మానస వారణాసి విలేకరులతో ముచ్చటించారు. 'ఆడిషన్ కోసం ఈ టీమ్‌ని కలిశాక, మూవీ మేకింగ్ పట్ల వీరెంత ప్యాషన్‌తో ఉన్నారో తెలిసింది. ఇది రొటీన్ ప్రేమకథ కాదు. మిత్ర, శివల ప్రపంచాలు వేరు. వారి లక్ష్యాలు వేరు. వేరే వేరే ప్రాంతాల నుంచి చెన్నై వస్తారు. అసలు ఇలాంటి జంట కలవడమే అరుదైన విషయం. సంతోష్ మంచి కోస్టార్. సినిమా పట్ల తనకు చాలా ప్యాషన్ ఉంది. తను పట్టుదలగా నటిస్తుంటే పక్కన వాళ్లకు కూడా ఎనర్జీ వస్తుంది. ఇందులో నేను బాగా చేశానంటే కారణం ఓ విధంగా సంతోష్ శోభనే' అని తెలిపింది.

# అమెజాన్ ప్రైమ్ టాప్–10లో తెలుగు మూవీ సత్తా... 'నారీ నారీ నడుమ మురారి'



ఓటీటీ వేదికల్లో తెలుగు సినిమాల ప్రభావం రోజురోజుకీ పెరుగుతోంది. ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఇండియా వైడ్ ట్రెండింగ్ టాప్-10 చిత్రాల జాబితాలో తెలుగు సినిమా మొదటి స్థానాన్ని దక్కించుకోవడం విశేషంగా మారింది. మరి ఆ చిత్రం మరెదో కాదు నారీ నారీ నడుమ మురారి.

హీరో శర్వానంద్ ప్రధాన పాత్రలో నటించిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్ సంక్రాంతి సందర్భంగా థియేటర్లలో విడుదలై మంచి ఆదరణ పొందింది. పరిమిత థియేటర్లలోనే విడుదలైనప్పటికీ దాదాపు రూ.25 కోట్ల వరకు వసూళ్లు సాధించి తన సత్తా చాటింది. ఇప్పుడు ఓటీటీలో మాత్రం అగ్రస్థానంలో నిలిచి మరింత హల్‌చల్ చేస్తోంది. ఇందులో సంయుక్త, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించగా, దర్శకుడు రామ్ అబ్బరాజు రూపొందించారు. ముఖ్యంగా సీనియర్ నటుడు నరేష్ కామెడీ ఈ చిత్రానికి హైలైట్‌గా నిలిచింది. టాప్-2 స్థానంలో తమిళ స్టార్ హీరో కార్తీ, హీరోయిన్ కృతి శెట్టి జంటగా నటించిన వా వాతియార్ (తెలుగులో 'అన్నగారు వస్తారు') నిలిచింది. యాక్షన్-కామెడీ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రానికి నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. థియేటర్లలో పెద్దగా ఆడకపోయినా, ఓటీటీలో మాత్రం మంచి వ్యూయర్‌షిప్ సాధిస్తోంది. మూడో స్థానంలో హాలీవుడ్ యాక్షన్ చిత్రం The Wrecking Crew ట్రెండ్ అవుతోంది. నాలుగో స్థానంలో శోభితా ధూళిపాళ నటించిన యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ చీకటిలో నిలిచింది. గత నెలలో డైరెక్ట్ ఓటీటీలో విడుదలైన ఈ చిత్రానికి శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించారు. ప్రారంభంలో మామూలు స్పందన వచ్చినా, ఇప్పుడు టాప్ ట్రెండింగ్‌లో నిలవడం విశేషం. ఐదో స్థానంలో తమిళ మైథలాజికల్ థ్రిల్లర్ మహాసేనా కొనసాగుతోంది. దర్శకుడు దినేష్ కలైసెల్వన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో వేమల్, యోగిబాబు కీలక పాత్రల్లో నటించారు. టాప్-6లో నటుడు సూరి నటించిన యాక్షన్ డ్రామా మామన్ చోటు దక్కించుకుంది. ఏడో స్థానంలో బాలీవుడ్ వార్ డ్రామా 120 బహదూర్ నిలవగా, ఇందులో ఫర్హాన్ అక్తర్ సైనికుడి పాత్రలో కనిపించారు. ఎనిమిదో స్థానంలో జగ్గుమాః ది ఫేబుల్, తొమ్మిదో స్థానంలో విమర్శకుల ప్రశంసలు అందుకున్న వాడ్, పదో స్థానంలో హర్రర్ క్రైమ్ థ్రిల్లర్ ది స్టేంజర్ నిలిచాయి. మొత్తంగా ఈ జాబితాలో తెలుగు సినిమా అగ్రస్థానంలో నిలవడం టాలీవుడ్‌కు గర్వకారణంగా మారింది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**